(సమగ్ర తెలుగు దినపత్రిక)
# ప్రజావేదిక
PRAJA VEDICA TELUGU DAILY




తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంపుటి : 3 సంచిక : 55 (కాంప్లిమెంటరీ కాపీ) ఎడిటర్:వెంకన్న 5-07 - 2025 పేజీలు : 6

Digital Edition

# వారసత్వ భూములకు సెక్షన్ సర్టిఫికెట్

## రెవెన్యూ సమీక్షలో సీఎం చంద్రబాబు



**ప్రతి పేదవాడికి నివాస స్థలం**

**రెండేళ్లలో స్థలం..మూడేళ్లలో ఇల్లు**

**జర్నలిస్టులకు స్థలాలపై మంత్రివర్గ కమిటీ**

**టెక్నాలజీ ద్వారా రెవెన్యూ శాఖలో మార్పులు**

**వివరాలు వెల్లడించిన మంత్రి అనగాని సత్యప్రసాద్ వెల్లడి**

అమరావతి,**జులై 04**
వారసత్వ భూములకు సెక్షన్ సర్టిఫికెట్ ఇవ్వాలని సీఎం చంద్రబాబు నిర్ణయించారు. రూ.10లక్షల వరకు విలువైన వారసత్వ భూములకు సచివాలయంలో రూ.100 చెల్లించి సెక్షన్ సర్టిఫికెట్లు పొందే వెసులుబాటు కల్పిస్తున్నట్లు చెప్పారు. రూ. 10లక్షలు దాటిన భూములకు రూ.వెయ్యి చెల్లించి సర్టిఫికెట్ తీసుకోవాలన్నారు. కుల ధ్రువీకరణ పత్రాలను ఆగస్టు 2లోగా మంజూరు చేయాలని అధికారుల్ని సీఎం ఆదేశించారు. మెజార్టీ రెవెన్యూ సమస్యలను అక్టోబరు 2లోగా పరిష్కరించాలని సూచించారు.రెవెన్యూ శాఖపై సమీక్ష సందర్భంగా ఈ నిర్ణయం తీసుకున్నారు.
హౌసింగ్ ఫర్ ఆల్‌లో భాగంగా ప్రతీ పేదవాడికి నివాస యోగ్యం అయిన ఇళ్లు ఉండాలని నిర్ణయించామని.. రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ వెల్లడించారు. రెండు సంవత్సరాల్లో ఇంటి స్థలం.. మూడు సంవత్సరాల్లో ఇళ్లు ఇవ్వాలని నిర్ణయించినట్లు తెలిపారు. రెవెన్యూకు సంబంధించి పది అంశాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమీక్ష చేశారని మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు.మిగతాది 2లో...



# ప్రకాశం జిల్లాలో 1290 కోట్లతో తాగునీటి ప్రాజెక్ట్

## శంకుస్థాపన చేసిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్



- జల్‌జీవన్ మిషన్‌కు అత్యంత ప్రాధాన్యం
- గత ప్రభుత్వం ఈ పథకాన్ని పట్టించుకోలేదు
- మంచినీటి సమస్య తీర్చేందుకు ప్రత్యేక శ్రద్ధ
- వైకాపా బెదిరింపులకు భయపడేది లేదు
- వారు మళ్లీ అధికారంలోకి రావడం కల్ల

ఒంగోలు,**జులై 04**
గత జగన్ ప్రభుత్వం జల్‌జీవన్ మిషన్‌ను పట్టించుకోలేదని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆరోపించారు. దీంతో గ్రామాలకు శుద్ధజలాలన్ని అందించే అవకాశం లేకుండా పోయిందని అన్నారు. మిగతాది 2లో...



# హైదరాబాద్‌లో మాజీ సీఎం రోశయ్య విగ్రహం

**లక్డీకాపూల్‌లో ఆవిష్కరించిన మల్లికార్జున ఖర్గే**

హైదరాబాద్,**జులై 04**నగరంలోని లక్డీకాపూల్‌లో మాజీ సీఎం కొణిజేటి రోశయ్య విగ్రహాన్ని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆవిష్కరించారు. రోశయ్య జయంతి సందర్భంగా విగ్రహాన్ని ఆవిష్కరించిన అనంతరం నేతలు నివాళి అర్పించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. వైఎస్ మరణం తరవాత ఆయన సిఎంగా పనిచేశారు. తరవాత తమిళనాడు గవర్నర్‌గా వెళ్లారు. ఆయన సేవలకు గుర్తుగా ప్రభుత్వం విగ్రహాన్ని ఏర్పాటు చేసింది. కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే చేతుల మీదుగా ఆవిష్కరించిన ఈ కార్యక్రమంలోసీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు భట్టి విక్రమార్క, శ్రీధర్‌బాబు, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్, రోశయ్య కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. కార్యకర్తలు కూడా భారీగా తరలివచ్చారు.

# ‘నైపుణ్యం’ పోర్టల్

## ఉద్యోగాల కల్పనకు మిషన్‌మోడ్

**రాష్ట్రంలో 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం చర్యలు**

**సెప్టెంబర్ 1 నాటికి ‘నైపుణ్యం’ పోర్టల్ ప్రారంభించాలని అధికారులకు మంత్రి లోకేష్ ఆదేశం**

**ప్రతి మూడు నెలలకు ఒకసారి నియోజకవర్గాల్లో జాబ్ మేళాల నిర్వహణ**

**ఐటీఐల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం నుంచి రూ.600 కోట్ల నిధులు కేటాయింపు**

**విదేశీ ఉద్యోగాల కోసం దేశాల రాయబార కార్యాలయాలతో సంప్రదింపులు జరపాలని సూచన**

**పోర్టల్‌లో రిజిస్టర్ చేసుకుంటే ఆటోమేటిక్‌గా రెజ్యూమ్ తయారయ్యేలా ఏర్పాట్లు**





అమరావతి,**జులై 04**
రాష్ట్రంలో 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా.. యువత, పరిశ్రమలను అనుసంధానించేలా కూటమి ప్రభుత్వం అభివృద్ధి చేస్తున్న సింగిల్ ప్లాట్ ఫామ్ ‘నైపుణ్యం పోర్టల్’ను సెప్టెంబర్ లో ప్రారంభించేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ అధికారులను ఆదేశించారు.



# ఏపీలో తక్షణమే రాష్ట్రపతి పాలన విధించాలి

**ఏపీలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయని జగన్ ఆరోపణ**

**గుంటూరు జిల్లా దళిత సర్పంచ్‌పై దాడిని ప్రస్తావించిన జగన్**

**వైసీపీ శ్రేణులపై పథకం ప్రకారమే దాడులు జరుగుతున్నాయని వ్యాఖ్య**

**సీఎం చంద్రబాబుకు పదవిలో కొనసాగే అర్హత లేదంటూ విమర్శ**

అమరావతి,**జులై 04)** ఆంధ్రప్రదేశ్‌లో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయని, తక్షణమే రాష్ట్రపతి పాలన విధించాలని వైసీపీ అధినేత వైఎస్ జగన్ డిమాండ్ చేశారు. రాష్ట్రంలో రాజకీయ నాయకులకు, సాధారణ పౌరులకు రక్షణ కరువైందని, ఈ పరిస్థితుల్లో రాజ్యాంగాన్ని కాపాడలేని ప్రభుత్వానికి అధికారంలో ఉండే అర్హత లేదని ఆయన తీవ్రస్థాయిలో విమర్శించారు.మిగతాది 2లో...

# మోడీకి ట్రినిడాడ్ అత్యున్నత పౌర పురస్కారం

## ది ఆర్డర్ ఆఫ్ ది రిపబ్లిక్ ఆఫ్ ట్రినిడాడ్, అండ్ టొబాగో తో సత్కారం


2లో

# తెలంగాణకు మోదీ ఏం చేశారు?

**హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో కాంగ్రెస్ సామాజిక న్యాయ సమరభేరి సభ**

**ప్రధాని మోదీ, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై మల్లికార్జున ఖర్గే తీవ్ర విమర్శలు**

**మణిపూర్‌కు వెళ్లని ప్రధాని 42 దేశాలు తిరిగారని ఎద్దేవా**

**తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం హామీలు నిలబెట్టుకుంటోందని వెల్లడి**

**దేశంలో తొలిసారి కులగణన చేపట్టింది తెలంగాణ ప్రభుత్వమేనని స్పష్టీకరణ**

హైదరాబాద్,**జులై 04**
దేశం కోసం గాంధీ కుటుంబం ప్రాణత్యాగం చేసిందని గుర్తుచేశారుఆపరేషన్ సిందూర్‌కు రాహుల్ గాంధీతో పాటు కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు తెలిపిందని, అయితే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాకిస్థాన్‌తో యుద్ధాన్ని మధ్యలోనే నిలిపివేశారని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే విమర్శించారు. పాకిస్థాన్‌తో యుద్ధానికి తాము మద్దతు ఇచ్చామని ఆయన స్పష్టం చేశారు.మిగతాది 2లో...



# చదువంటే కేవలం డిగ్రీలు కాదు

**నైపుణ్యాలపై దృష్టి సారించి సాగండి**

**కాకినాడ జేఎన్టీయూ 11వ స్నాతకోత్సవంలో గవర్నర్**



2లో

## సామాజిక తనిఖీ పై గ్రామ సభ



అనంతగిరి జులై 4 ప్రజా వేదిక ప్రతినిధి :

మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం 2024-2025 ఆర్థిక సంవత్సరంలో చేపట్టిన పనులు సామాజిక తనిఖీ అనంతగిరి మండల పరిధిలోని వాయిల సింగారం గ్రామంలో ఉపాధి హామీ పథకంలో జరిగిన పనులపై గ్రామ సభ నిర్వహించారు. శుక్రవారం గ్రామ కార్యదర్శి జి కవిత ఆధ్వర్యంలో డి ఆర్ పి రేచల్ పాల్గొని గ్రామపంచాయతీ కార్యాలయంలో ఉపాధి హామీ పనుల ఆడిట్ పై తనిఖీ నిర్వహించారు. తనిఖీలు గుర్తించిన అంశాలను చదివి వినిపించారు ఇట్టి విషయంపై సంబంధిత అధికారులు వివరణ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏపీఓ గోదేశి శ్రీనివాసరావు టిఏ శ్రీలక్ష్మి పంచాయతీ కార్యదర్శులు ఎస్.కె మౌలానా అక్షయ్ తేజ ఫీల్డ్ అసిస్టెంట్ నందిగామ శ్రీనివాస్ వి ఎస్ ఏ మెట్లు కొల్లు సుబ్బారావు దాసరి రమాదేవి కూలీలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అల్లూరి సీతారామరాజు స్ఫూర్తితో ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలి.



సిపిఐ ఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం. బి. నర్సారెడ్డి.

మణుగూరు జులై 05 ప్రజావేదిక ప్రతినిధి వెంకటేశ్వర్లు

దేశ స్వాతంత్ర్యం కోసం బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా పోరాటం చేసి ప్రాణాలర్పించిన విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు 128వ జయంతి సందర్భంగా అల్లూరి విగ్రహానికి ఎంబి నర్సారెడ్డి పూలమాల వేసిన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అల్లూరి స్ఫూర్తితో ఇప్పుడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. అల్లూరి సీతారామరాజు ఏ ఆశయం కోసం అయితే పోరాడారు అందుకు కృషి చేయటమే వారికి మనం అర్పించే నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి, జిల్లా కమిటీ సభ్యులు బండారు శరత్ బాబు, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు వైవి రామారావు, పట్టణ కమిటీ సభ్యులు నకరికంటి నాగరాజు, కొలగాని రమేష్, కుంజ శ్రీనివాస్, అన్వేష్ శ్రీనివాస్, ఎస్ భూపేందర్, ఎస్ అజయ్ కుమార్, కొరసా రవి, లంక ఆది, తదితరులు పాల్గొన్నారు.

## పత్రికేయుని పరామర్శించిన కల్లూరు మండల అధికారులు



కల్లూరు జూలై 4 ప్రజా వేదిక :

నిరంతరం వార్తల సేకరణలో ప్రజలకు అధికారులకు ఎప్పటికప్పుడు వార్తల సేకరించి సమస్యలు పరిష్కారానికి మార్గ సూచికగా విలేకరి యొక్క గొప్పతనాన్ని చాటే విధంగా ఎంతో కృషి చేయటం అభినందనీయమని కల్లూరు ఎంపీ ఓ రంజిత్ కుమార్ అన్నారు. శుక్రవారం కల్లూరు మున్సిపాలిటీ పరిధిలోని అంబేద్కర్ నగర్ లోని మన తెలంగాణ రిపోర్టర్ ఉబ్బన బాబురావు ఇటీవల కాలంలో రోడ్డు ప్రమాదంలో కుడికాలు తీవ్ర గాయమై చికిత్స పొందుతున్న తరుణంలో అంబేద్కర్ నగర్లోని తన స్వగృహంలో విలేకరిని పరామర్శించి ప్రమాదం జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు త్వరగా కోలుకోవాలని ప్రజలకు ప్రభుత్వాలకు మండల అధికారులకు వారధిగా నిలిచే విలేకరులకు నిరంతరం ఎంతో కష్టపడుతుంటారని అట్టివారికి రోడ్డు ప్రమాదాలు చిన్న చిన్న ప్రమాదాలు సంభవిస్తూనే ఉంటాయని దానిలో భాగంగా భారీ ప్రమాదం నుండి బయటపడటం చాలా గొప్పతనం అని మనం చేసిన మంచి పని మనకు దేవుడు సహాయపడతాడు అంటూ పలువురు వ్యక్తం చేశారు, కల్లూరు మండలం గ్రామపంచాయతీ సెక్రటరీలు మరియు మండల పరిషత్ సిబ్బంది మండల అధికారులు స్థానికులు కుటుంబ సభ్యులు తదితరులు పరామర్శించారు.

# ఆగని ఇసుక అక్రమ దందా చోద్యం చూస్తున్న అధికార యంత్రాంగం

**నిఘా నిద్రపోతుంది దగా దండుకుంటుంది**
**ఇందిరమ్మ ఇండ్ల పేరుతో ఇసుక మాఫియా దందా ముజాయితిపురంలో బీడు భూముల్లో ఇసుక దిబ్బలు**





తిరుమలాయపాలెం జూన్ 4 (ప్రజా వేదిక..):

సామాన్యుడు ఇల్లు కట్టుకోవాలంటే చాలా అవసరం కానీ అదే ఇసుక సామాన్యులకు ఇంటికి చేరాలంటే సవాలక్ష నిబంధనలు ఉంటాయి. కానీ ఇందిరమ్మ ఇండ్లు పేరు చెప్పి బడా కాంట్రాక్టర్లకు భవన నిర్మాణాలు సీసీ రోడ్లు చేసే వారికి మాత్రం యధాఇచ్ఛగా ఇసుక ఉన్న వారు చోటికి వస్తుంది ఇది ఇసుక మాఫియా వ్యవహారం ఇది ఎక్కడో కాదండి..,. ఖమ్మం జిల్లా కేంద్రంలో తిరుమలాయపాలెం మండలం లో జరుగుతున్న ఇసుక మాఫియా వ్యవహారం జిల్లా తిరుమలాయపాలెం మండలంలో రోజురోజుకు పెరుగుతున్న ఇసుక అక్రమ దందా మండలంలోని ముజాహితీపురం లో రోజు అనేక ట్రాక్టర్లు అక్రమంగా తల్లుతున్నాయి ఇసుక మండలంలోని పాలేరు పరిహక ప్రాంతం లో ఇసుకను అక్రమంగా తీసుకొచ్చి నిల్వలు చేస్తున్నారు ప్రధానంగా మైనింగ్ రెవెన్యూ యంత్రాంగం కనీసం పట్టించుకున్న పాపాన పోలేదు ఇంత జరుగుతున్న తమకేందులే అన్నట్లుగా నవ్వుకుంటే నాకేంటి అన్నట్లుగా అధికారుల తీరు ఉంది ఇసుక అక్రమ రవాణాను అడ్డుకోవాల్సిన అధికారులే పట్టించుకోనప్పుడు

### పాలేరు వాగు......

తెలంగాణ రాష్ట్రంలో ఖమ్మం జిల్లా సూర్యాపేట మహబూబాద్ జిల్లాలకు చెందిన పాలేరు వాగు వేదికగా ఉంది ఈ వాగును అడ్డగా చేసుకొని అక్రమార్కులు ఇసుకను యధాచగా తరలిస్తున్నారు తిరుమలాయపాలెం మండలంలో ముజాయితీపురం సూర్యాపేట జిల్లాలోని నూతనకల్ మండలంలోని మాచి నపల్లి మహబూబాద్ జిల్లాలోని మరిపెడ మండలంలో తానం చర్ల గ్రామాల నుంచి ప్రతిరోజు వందలాది ట్రాక్టర్లతో ఇసుకను తరలిస్తున్నారు ప్రతిరోజు 200 ట్రాక్టర్లతో ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారు ఇదంతా తిరుమలాయపాలెం మండలం లోని ము జాయితీపురంలో ఇసుక డబ్బులు ఏర్పాటు చేసుకొని రోజుకు 200 ట్రాక్టర్లతో ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారు ఇదంతా జరుగుతున్న ప్రధానంగా మైనింగ్ రెవెన్యూ శాఖల అధికారులు సోడియం చూస్తున్నారు దీంతో ఆయా గ్రామాల్లో భూగర్భ జలాలు అడుగంటి ఇబ్బందులు ఏర్పడుతున్నాయని ప్రజల ఆరోపిస్తున్నారు ఇప్పటికైనా అధికారులు స్పందించి ఇసుక మాఫియాను అడ్డుకోవాలని పలురు డిమాండ్ చేస్తున్నారు.

# ఉన్న ఊరికి చదివిన పాఠశాలకు సేవ చేయాలి

-మాజీ హెచ్ఎం మోహన్ రెడ్డి

కల్లూరు జూలై 4 ప్రజా వేదిక:

చదివిన పాఠశాలలోనే విద్యార్థుల మధ్యాహ్న భోజనానికి అవసరమైన ప్లేట్లు గ్లాసులు మరియు ఇతర మెటీరియల్స్ ను అందించి. ఉన్న ఊరికి - చదివిన పాఠశాలకు అందించటం చాలా గొప్ప విషయమని మాజీ హెచ్ఎం కీసర మోహన్ రెడ్డి అన్నారు. శుక్రవారం కల్లూరు మండల పరిధిలోని పేరవంచ హై స్కూల్ పూర్వ విద్యార్థి మెదక్ ఎక్సైజ్ శాఖ సీఐ మాచర్ల రాధా విద్యార్థులకు ప్లేట్లు గ్లాసులు వితరణ చేయటం ఎంతో భినందనీయమని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సుదర్శన్ అన్నారుకల్లూరు మండలంలోని పేరువంచ జిల్లా పరిషత్ ఉన్న త పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు మధ్యాహ్న భోజనానికి సంబంధించి ప్లేట్లు గ్లాసులను ఆ పాఠశాల పూర్వ విద్యార్థిని మెదక్ ఎక్సైజ్ సీఐ మేచర్ల రాధా శుక్రవారం పంపిణీ చేశారు.పూర్వ విద్యార్థిని మేచర్లరాధా అక్కయ్య మేచర్ల సుజాత జ్ఞాపకార్థం గ్లాసులు ప్లేట్లు అందించినట్లు ఎక్సైజ్ సి ఐ మేచర్ల రాధా తెలిపారు.



ప్లేట్లు, గ్లాసులు అందించి హై స్కూల్ విద్యార్థులకు విందు భోజనం ఏర్పాటు చేయించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో విద్యార్థులు మంచిగా చదువుకొని ఉన్నత స్థితికి చేరుకోవాలని మేచర్ల రాధా ఆకాంక్షించారు. మాదకద్రవ్యాలు, చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని విద్యార్థులను కోరారు. ఈ సందర్భంగా హై స్కూల్ ఉపాధ్యాయులు సిఐ మేచర్ల రాధను , తల్లిదండ్రులు మల్లేశ్వరరావు, మరియమ్మలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎండి మౌలాలి, జ్యోతి, సర్వేశ్వరరావు, విశ్రాంత ఉపాధ్యాయుడు కీసర మోహన్ రెడ్డి, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## బుగ్గ, ఖమ్మం తోగు లో సికిల్ సెల్ అనీమియా పరీక్షలు





మణుగూరు జులై 05 ప్రజావేదిక ప్రతినిధి వెంకటేశ్వర్లు

ఈ రోజు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం - మణుగూరు పరిధిలో గల అన్ని జి, పి, యస్, స్కూల్ ల యందు ఈ సికిల్ సెల్ అనీమియా పరీక్షలు చేయడం జరిగింది. సికిల్ సెల్ అనీమియా అనేది ఒక వారసత్వంగా వచ్చే రక్త రుగ్మత, ఇది ఎర్ర రక్త కణాల ఆకృతుని మార్చడం, ఆక్సిజన్ ను తీసుకువెళ్లే సామార్థ్యన్ని తగ్గిస్తుంది, దీనివల్ల రక్త హీనత ఇతర సమస్యలు వస్తాయి.బుగ్గ, ఖమ్మం తోగు స్కూల్ నందు 14 మంది పిల్లలకు పరీక్షలు చేయడం జరిగింది. అనంతరం ఆ గ్రామాల్లో గృహ సందర్శన చేసి పరిసరాల పరిశుభ్రత, వ్యక్తి గత పరిశుభ్రత పై, మలేరియా, డెంగీ జ్వరాలు రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించడం జరిగింది. హెల్త్ అసిస్టెంట్ లు రాంప్రసాద్, కృష్ణ, కౌసల్య, ప్రియా భారతి , ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## పల్లె రోడ్డు పట్టేదివరికి.?



అనంతగిరి జులై 5

మండల పరిధిలోని అమీనాబాద్ ఇందిరమ్మ కాలనీకి వెళ్లే ప్రధాన రహదారి పరిస్థితి రోడ్డు గుంతల మయంగా మారడంతో ప్రస్తుతం వర్షాలకు నీరు నిలిచి రాకపోకలకు గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు నడుచుకుంటూ వెళ్దామన్నా బురదలో జారిపడే ప్రమాదం ఉంది ఇంక ద్విచక్ర వాహనదారుల పరిస్థితి మరి దారుణం రోడ్డు గుంతల మయమైంది. దీంతో ప్రయాణం సమయంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వాహనదారులు వాపోతున్నారు. రాత్రి వేళల్లో రోడ్డుపై ప్రయాణించే వాహనదారులు గుంతల్లో పడుతూ ప్రమాదాలకు గురవుతున్నారు. గుంతలు పూడ్చి తాత్కాలిక మరమ్మతులు చేపట్టకపోవడంతో అధికారులు పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తున్నారని ప్రయాణికులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత గ్రామ అధికారులు స్పందించి రోడ్డు బాగు చేయాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## అపరమేధావి డాక్టర్ గుగ్గిళ్ల దివ్యమూర్తి అభిమానుల సంఘం ఆధ్వర్యంలో నోట్ బుక్స్ మరియు విద్యాసామాగ్రి పంపిణీ



నల్లగొండ జులై 4 ప్రజావేదిక బ్యూరో:

నల్లగొండ జిల్లా నకిరేకల్ మండలం మోదినిగూడెం గ్రామంలో గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో 1వ తరగతి నుండి 5వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులకు అపరమేధావి డాక్టర్ గుగ్గిళ్ళ దివ్యమూర్తి అభిమానుల సంఘం ఆధ్వర్యంలో అల్లూరి సీతారామరాజు 128వ జయంతి సందర్భంగా నోట్ బుక్స్ మరియు విద్యా సామాగ్రి పంపిణీ చేయడం జరిగింది. విద్యాభివృద్ధే ధ్యేయంతో ముందుకు వెళుతున్నట్టు అభిమానుల సంఘ సభ్యులు తెలిపారు. ఇప్పటివరకు 24 స్కూల్స్ లో విద్యా సామాగ్రి పంపిణీ చేసినట్టు అభిమానుల సంఘ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పున్న యాదగిరి, అభిమానుల సంఘం నల్లగొండ జిల్లా అధ్యక్షులు వలిశెట్టి నాగరాజు, విద్యార్థినీ విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి క్యాంప్ కార్యాలయంలో లాయర్లకు యూనిఫాం క్లాత్ కిట్ల పంపిణీ



కొత్తగూడెం బార్ అసోసియేషన్ బాధ్యులకు అందజేసిన కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్,

ఖమ్మం జూలై 4 ప్రజావేదిక బ్యూరో

బార్ అసోసియేషన్ విజ్ఞప్తి మేరకు.. ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి సిద్ధం చేసిన యూనిఫామ్ క్లాత్ కిట్లను కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్, సీనియర్ న్యాయవాది, ఇండియన్ బాడీ బిల్డర్స్ ఫెడరేషన్ అధ్యక్షులు స్వామి రమేష్ కుమార్ తో కలిసి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లాయర్లకు శుక్రవారం నగరంలోని గట్టయ్య సెంటర్ లో గల ఎంపీ క్యాంప్ కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజలకు, ఉద్యోగులకు ఎంపీ ఎల్లప్పుడూ అండగా ఉంటారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం బార్ అసోసియేషన్ బాధ్యులు లక్కినేని సత్యనారాయణ,కోనా చంద్రశేఖర్ గుప్తా, ఖమ్మం బాధ్యులు రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజనం లో మెనూ పాటించకుంటే చర్యలు మండల విద్యాశాఖాధికారి బీ.చలపతిరావు.



నేలకొండపల్లి జులై 4 ప్రజావేదిక బ్యూరో :

ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్నం భోజనం లో మెనూ పాటించకుంటే చర్యలు తప్పవని నేలకొండపల్లి మండల విద్యాశాఖాధికారి బీ.చలపతిరావు హెచ్చరించారు. మండలం లోని పలు గ్రామాలలో పాఠశాలలో మధ్యాహ్నం భోజనం పరిశీలించారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. నాణ్యత గురించి విద్యార్థుల ను అడిగి తెలుసుకున్నారు. మెనూ ప్రకారం పెట్టకపోతే తమకు సమాచారం ఇవ్వాలని విద్యార్థులను కోరారు. అనంతరం ఏజెన్సీలు, ఉపాధ్యాయులతో ప్రత్యేక సమావేశం ను నిర్వహించారు. మధ్యాహ్నం భోజనం నిర్వహణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి వివరించారు. నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. వంటలను -ఉపాధ్యాయులు నిత్యం పర్యవేక్షణ చేయాల్సిన అవసరం ఉందని .అన్నారు. వర్షాకాలం సీజన్ ప్రారంభమైనందున్న తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ఉపాధ్యాయులు నిత్యం తనిఖీలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఆయా సీఆర్పీలు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఏజెన్సీ నిర్వహాకులు తదితరులు పాల్గొన్నారు.

# పాలేరు టెన్నల్ పనుల్లో అవకతవకలు.

# టెండర్ ప్రక్రియ లేకుండా పనులు ప్రారంభించడం ఏంటి.

**15 కోట్ల ఖర్చుపై వివరాలు వెల్లడించాలి.యూ టీ పనులు ఆలస్యమైతే మళ్ళీ రైతులకు నష్టం.బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు. పాలేరు. ఇంచార్జ్ నున్నా రవికుమార్..**







పాలేరు,జూలై 4 ప్రజా వేదిక బ్యూరో :

పాలేరు సాగర్ ఎడమ కాలువ అండర్ టెన్నల్ నిర్మాణ పనులపై బీజేపీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. నాణ్యత ప్రమాణాలు పాటించకపోవడంపై ఆందోళన వ్యక్తం చేసిన బీజేపీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు, టెండర్ ప్రక్రియకు విరుద్ధంగా కాంట్రాక్టులు అప్పగించారని ప్రభుత్వంపై ఆరోపణలు గుప్పించారు. శుక్రవారం పాలేరు అసెంబ్లీ ఇంచార్జ్ నున్నా రవికుమార్ ఆధ్వర్యంలో బీజేపీ జిల్లా నాయకుల బృందం పాలేరు వద్ద జరుగుతున్న అండర్ టెన్నల్ పనులను పరిశీలించింది. అనంతరం మీడియాతో మాట్లాడుతూ నాయకులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.

గత ఏడాది అకస్మాత్తుగా సంభవించిన భారీ వర్షాలకు నాగార్జునసాగర్ ఎడమ కాలువకు అనుసంధానంగా ఉండే అండర్ టెన్నల్ కొట్టుకుపోయిన విషాద ఘటనను వారు గుర్తు చేశారు. కాలువ తెగిపోవడం వల్ల ఆయకట్టు రైతులు పంటలు నష్టపోయారని, సాగు నిష్ప్రయోజనమై రైతులు అప్పుల్లో మునిగిపోయారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అనుభవం మరువకముందే ప్రభుత్వం తగిన గమనిక తీసుకోకుండా మరోసారి అదే తప్పిదాన్ని పునరావృతం చేస్తుందన్న అభిప్రాయాన్ని వారు వ్యక్తం చేశారు. ఈ నిర్మాణ పనులకు సంబంధించి ప్రభుత్వం ఇప్పటి వరకు రూ.15 కోట్ల రూపాయలు ఖర్చు చేసినట్లు చెబుతూనే, దానికి సంబంధించిన పూర్తి వివరాలను వెల్లడించకుండా మౌనాన్ని పాటిస్తోందని బీజేపీ విమర్శించింది.

కాంట్రాక్టు పద్ధతిలో పనులను అప్పగించడంలో అనేక అనుమానాస్పద అంశాలున్నాయని నేతలు తెలిపారు. పారదర్శకత లేకుండా టెండర్లను పక్కనపెట్టి ఇష్టానుసారంగా పనులను అప్పగించడం న్యాయపరంగా కూడా తప్పుపట్టదగిన చర్య అని పేర్కొన్నారు. అధికారుల నిర్లక్ష్యంతో పనులు నత్తనడకన సాగుతున్నాయని, వర్షాకాలం ఇప్పటికే ప్రారంభమైన నేపథ్యంలో ఈ పరిస్థితి రైతులకు మరోసారి చేదు అనుభవాన్ని మిగిల్చే అవకాశముందని హెచ్చరించారు. తక్షణమే పనులను వేగవంతం చేయకపోతే సాగర్ జలాలు ఆయకట్టుకు చేరక మళ్లీ పంటలు నష్టపోవడం అనివార్యమవుతుందన్న భావన రైతుల మధ్య వ్యాపిస్తోంది.

పనుల్లో నాణ్యత లేకపోవడం స్పష్టంగా కనిపిస్తున్నందున వాటిపై సాంకేతిక పరిశీలన జరిపించాలని, నిధుల వినియోగంపై సమగ్ర ఆడిట్ చేపట్టాలని బీజేపీ డిమాండ్ చేసింది. నిర్మాణ ప్రక్రియలో జరుగుతున్న అన్ని ఖర్చుల వివరాలను ప్రభుత్వం తక్షణమే బహిరంగ పరచాలని కోరారు. లేకపోతే ప్రజా సంఘాలతో కలిసి ఆందోళన కార్యాచరణ చేపడతామంటూ బీజేపీ నేతలు స్పష్టంగా హెచ్చరించారు. ఇది కేవలం రాజకీయ విమర్శ కాదు, రైతుల హక్కులను కాపాడే పోరాటమని వారు స్పష్టం చేశారు.

ఈ అంశంపై ప్రభుత్వం స్పందించే వరకు బీజేపీ కార్యకర్తలు కలెక్టరేట్ స్థాయిలో నిరసనలు, మండల కేంద్రాల్లో ప్రజా చైతన్య కార్యక్రమాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. పాలేరు అండర్ టెన్నల్ పనులు పూర్తవకపోతే, ఖమ్మం జిల్లాలో పలు మండలాలకు సాగర్ జలాల చేరిక కష్టమవుతుందని బీజేపీ హెచ్చరించింది. రైతుల జీవనాధారమైన కాలువల పనులపై నిర్లక్ష్యం ప్రదర్శించడం క్షమించలేని తప్పు అని బీజేపీ నాయకులు నొక్కి చెప్పారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు నున్నా రవికుమార్,%జు ఎ% రమేష్, మందడపు సుబ్బారావు, రవి రాథోడ్, కోటమర్తి సుదర్శన్, హట్యా నాయక్ , గుత్తా వెంకటేశ్వరరావు, గద్దం వెంకటేశ్వర్లు, పుణ్యవతి , పాగర్తి సుధాకర్ , జాటోత్ మధు నాయక్, బజ్జూరి మల్లారెడ్డి, బెల్లం మురళి, గుండా ఉపేందర్ రెడ్డి, మహేందర్ , వీరన్న, రజిని రెడ్డి,మణి, మేకల నాగేందర్, జ్వాలా గౌడ్, రవీందర్, బద్దం వెంకటరెడ్డి, శేఖర్ తదితర భారతీయ జనతా పార్టీ నాయకులు పాల్గొన్నారు

# సామాజిక తనిఖీ పై గ్రామ సభ

అనంతగిరి జులై 4 ప్రజా వేదిక ప్రతినిధి :

మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం 2024-2025 ఆర్థిక సంవత్సరంలో చేపట్టిన పనులు సామాజిక తనిఖీ అనంతగిరి మండల పరిధిలోని వాయిల సింగారం గ్రామంలో ఉపాధి హామీ పథకంలో జరిగిన పనులపై గ్రామ సభ నిర్వహించారు. శుక్రవారం గ్రామ కార్యదర్శి జి కవిత ఆధ్వర్యంలో డి ఆర్ పి రేచల్ పాల్గొని గ్రామపంచాయతీ కార్యాలయంలో ఉపాధి హామీ పనుల ఆడిట్ పై తనిఖీ నిర్వహించారు. తనిఖీలు గుర్తించిన అంశాలను చదివి వినిపించారు ఇట్టి విషయంపై సంబంధిత అధికారులు వివరణ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏపీఓ గోదేశి శ్రీనివాసరావు టిఏ శ్రీలక్ష్మి పంచాయతీ కార్యదర్శులు ఎస్.కె మౌలానా అక్షయ్ తేజ ఫీల్డ్ అసిస్టెంట్ నందిగామ శ్రీనివాస్ వి ఎస్ ఏ మెట్లు కొల్లు సుబ్బారావు దాసరి రమాదేవి కూలీలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు



## కస్తూర్బాయ్ బాలికల ఉన్నత కళాశాలలో విద్యార్థినిల సమస్యలను అడిగి తెలుసుకున్న మండల బిజెపి అధ్యక్షులు - కొండా గోపి.

చింతకాని జూలై 4 ప్రజావేదిక బ్యూరో:

చింతకాని మండలం లచ్చగూడెం గ్రామంలో కస్తూర్బాయ్ బాలికల ఉన్నత కళాశాలలో మధ్యాహ్న భోజనాన్ని చింతకాని మండల అధ్యక్షులు కొండా గోపి మరియు తోటి బిజెపి నాయకులతో కలిసి విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా మధ్యాహ్నం భోజనం ఎలా ఉంటుందని, మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారని లేదా అని, అలాగే టాయిలెట్స్, నీళ్ల సదుపాయం మంచిగా ఉందా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. భోజనానికి తయారు చేసే వారికి పలు సూచనలతో పాటుగా వారి వేతనాలు సకాలంలో అందుతున్నాయో లేదో అడిగి తెలుసుకున్నారు. తర్వాత కళాశాల ప్రధాన ఉపాధ్యాయులతో మాట్లాడి సమస్యల గురించి తెలుసుకున్నారు. ఉపాధ్యాయులు స్పందిస్తూ ఇప్పటివరకు అన్ని విధాలుగా సౌకర్యకరంగానే ఉందని, భవిష్యత్తులో ఏమైనా ఇబ్బందులు తలెత్తితే మీ దృష్టికి తీసుకొస్తామని వారు సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో బిజెపి ప్రధాన కార్యదర్శి గోదా మంగయ్య నాయకులు కోరిపెల్లి శ్రీను, అనగాని రామారావు, కుందం అనంతరెడ్డి,యువ మోర్చా మండల అధ్యక్షులు సత్తెనపల్లి గోపి, పులి ప్రవీణ్, కొండా వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

